# దసరా బెడద

— ఎ. మహాలక్ష్మి

"కవితా! కాలేజీకి టైము కాలేదూ! ఇంకా అలాగే కూర్చున్నావ్!" ఆఫీసుకి వెళ్ళటానికి చెప్పులు తొడుక్కుంటూ అడిగాడు ప్రభాకర్. "వారం రోజులుదాకా కాలేజీకి వెళ్ళనన్నయ్యా! చదువుకోవలసినవి చాలా ఉన్నాయి." చదువుతున్న పుస్తకం మీదనుంచి దృష్టి మళ్ళించి సమాధానం చెప్పింది కవిత. "సరే బాగా చదువు క్వార్టర్లీ వస్తున్నాయి కాబోలు" అంటూ వెళ్ళిపోయాడు ప్రభాకర్.

ఆఫీసుకి వెళుతున్న ప్రభాకర్‌ని వెనకనుంచి చూస్తూ నిర్లిప్తంగా నవ్వుకున్నది కవిత హుం పిచ్చిఅన్నయ్య. నిజంగా నేను చదువుకోవటానికే మానేశాననుకుంటున్నాడు ఈ వారం రోజులు కాలేజి తనెందుకు మానేసిందో నిజం తెలిస్తే అన్నయ్య భరించగలడా! లేదు. ఎంత మాత్రం భరించలేడు. అందుకే తను కాలేజీ మానేసిన కారణమేదైనా, శ్రద్ధగా చదవాలి అనుకుంటూ, మళ్ళీ పుస్తకంలో నిమగ్నమైంది పియుసి. చదువుతున్న కవిత.

"అయ్యగారు పిలుస్తున్నారండీ," దీక్షగా పనిచేసుకుంటున్న ప్రభాకర్‌కి రెండవ సారిగాని వినిపించలేదు. ప్యూన్ రంగయ్య పిలుపు చేస్తున్న పని ఆపి ప్రశ్నార్థకంగా చూశాడు ఏమిటన్నట్లుగా. రంగయ్య సమాధానం చెప్పకుండా తన పని అయిపోయిందన్నట్లుగా వెళ్ళిపోయాడు ప్రభాకర్ రంగయ్య వెనకనే ఆఫీసర్ గదిలోకి దారితీశాడు

"రావోయ్ ప్రభాకర్! మిగతా స్టాఫంతా జీతాలు తీసుకు వెళ్ళారు. నువ్వు మాత్రమే మిగిలావు. అందుకే పిలిపించాను. ఇదిగో నీ జీతం" అంటూ ప్రభాకర్‌కి అతని నెలసరి కష్టానికి ఫలం అందించాడు ఆఫీసర్ ప్రభాకర్ అప్రయత్నంగా కాలెండర్ వైపు చూశాడు అరె ఇంకా ఫస్టుకి ఐదు రోజులు టైమ్ ఉంది కదా! అప్పుడే జీతాలేమిటా! అని ఆశ్చర్యపోతూ అందుకున్నాడు జీతాల్ని.

ఆలోచిస్తూ స్ప్రింగ్‌డోర్ తెరుచుకొని వస్తున్న ప్రభాకర్‌కి తలుపు దగ్గరే నిల్చున్న రంగయ్య సార్ నా మామూలు అంటూ అడ్డుపడ్డాడు. ప్రభాకర్ ఉలిక్కిపడ్డాడు. మామూలేమిటోయ్ అని అడిగాడు మెల్లగా. అదేసార్. దసరా వస్తోంది కదా! తల గోక్కుంటూ అన్నాడు రంగయ్య. ఆ మాటతో త్రుళ్ళిపడ్డాడు ప్రభాకర్. భగవాన్ దసరా వచ్చిందా మళ్ళా నా ప్రాణానికి అనుకుంటూ నిర్లిప్తంగా తీసి ఇచ్చాడు రంగయ్యకి దసరా మామూలు ఐదు రూపాయలు

రంగయ్య వినయంగా అందుకున్నాడు.

ఓటోం చేరి జీతం లెక్క పెట్టుకున్నాడు ప్రభాకర్. రంగయ్య కిచ్చినది కాక పది రూపాయలు తగ్గినయి. మళ్ళా మళ్ళా చూసినా లోటు కనిపిస్తూనే వుంది. ఎలా తగ్గిందా? అనుకుంటూ ఆలోచిస్తున్నాడు. పక్కనున్న టైపిస్టు గోపాలం మిత్రుడి అవస్థ గమనిస్తూనే ఉన్నాడు. ఇక ఉండలేకపోయాడు. అదేమిటి ప్రభాకర్? అన్నిసార్లు లెక్కపెట్టావ్. పది తగ్గిందా ఏం? అని ప్రశ్నించాడు. అవునన్నట్లుగా తల ఊపాడు ప్రభాకర్. మన బాస్ పుట్టిన రోజు విజయదశమి నాడని మరచావటోయ్. అన్నాడు గోపాలం. అప్పుడు గుర్తు వచ్చింది. ప్రభాకర్‌కి, ఆఫీసర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి దసరాకు విధిగా తన ఆఫీస్‌లో ప్రతి ఉద్యోగి పది రూ॥ల చొ॥న ఇచ్చితీరాలని, ఇస్తున్నామన్న విషయం. చేసేదేంలేక మిగిలిన జీతాన్ని జేబులో పెట్టుకున్నాడు.

నిశ్శబ్దంగా ఉన్న ఆఫీస్‌లో ఒక్కసారి కలకలం బయలుదేరింది. ఆ గందరగోళం వల్ల తన పనికి ఆటంకం కలిగిన ప్రభాకర్ తలెత్తి చూసేసరికి ఎదురుగా పోస్ట్‌మాన్ సైకిల్ దిగుతూ కన్పించాడు. అతన్ని చూడగానే రోజూ కాసేపు ఆఫీస్‌లో హడావుడి తప్పదు. సాధారణంగా అందరికీ ఏవో ఒక ఉత్తరాలు వస్తునే ఉంటాయి. ఒకరిద్దరికి మినహా. ఆ ఒకరిద్దరిలో తనూ ఉన్నాడు కాబట్టి వెంటనే తలదించుకొని ఫైల్సులో మునిగాడు ప్రభాకర్.

అరగంట తర్వాత తన ముందుకు వచ్చి నిలబడ్డ పోస్టుమాన్‌ని చూసి కొంచెం ఆశ్చర్యం ప్రకటించాడు ప్రభాకర్.

పోస్టుమేన్, నాకేమైనా లెటర్స్ వచ్చాయేమిటి?" పెన్ను మూస్తూ అడిగాడు చిరునవ్వుతో

లేదు సార్" నెమ్మదిగా అన్నాడు పోస్టుమేన్ మరి...విస్మయంగా చూశాడు ప్రభాకర్ అతని వైపు.

"మీ కెప్పుడూ కొత్తేసార్, దసరా మామూలంటే" అంటూ తనువచ్చిన కారణం వివరించాడు పోస్ట్‌మాన్. తన మతి మరుపుకి సిగ్గుపడ్డాడు ప్రభాకర్.

"పోస్టుమాన్, ఒక్క మాట అడుగుతాను. ఏమీ అనుకోవు కదా! ఒక్క క్షణమాగి అన్నాడు ప్రభాకర్

"అడగండి కోపమెందుకు?' శాంతంగా జవాబిచ్చాడు ముక్కోపి పోస్టుమేన్ డబ్బు కోసం

"నేనీ ఆఫీసులో జేరిన ఐదారేళ్ళుగా ఒక్క ఉత్తరమైనా తెచ్చిచ్చావేమో జ్ఞాపకం తెచ్చుకో?" మెల్లిగా అడిగాడు ప్రభాకర్. సుబ్బారావు లేదన్నట్లుగా తలాడించాడు. లేదుకదా? ప్రతి ఏడూ నన్నెందుకిలా ఇబ్బంది పెడతావు తగ్గుస్వరంతో అన్నాడు ప్రభాకర్.

"ఏమిటి సార్, ఇబ్బంది పెట్టడం. మీకు ఉత్తరాలు వస్తే నేనివ్వనా రాకపోతే నేను మాత్రం ఏం చేయను. వచ్చినా రాకపోయినా నేను ఉత్తరాలు ఇస్తున్న ఆఫీసుల్లో అందరి దగ్గరా దసరా మామూలు తీసుకోవటం ఆనవాయితీ నాకిప్పటి వరకూ అందరూ ఇస్తూనే ఉన్నారు. ఇలాగ ఎవరూ అనలేదు సార్. ఇస్తే ఇవ్వండి లేకపోతే లేదు." అన్నాడు బింకంగా పోస్టుమేన్. అక్కడ్నుంచి కదలకుండానే ఇవ్వకపోతే పని దాటున అందరికీ అతగాడు చేసే ప్రచారమేమిటో తెలుసు కనక వాదన అనవసరమని వెంటనే అతని మామూలు ఐదు రూపాయలు తీసి ఇచ్చేశాడు ప్రభాకర్. మౌనంగా అందుకొని వెళ్ళ

పోయాడు పోస్టుమేన్.

ఆఫీసులో అందరూ వెళ్ళిన తర్వాత తనూ వెళ్ళటానికి లేచాడు ప్రభాకర్. తాళాలు వేసి అనుసరించాడు రంగయ్య. ఇద్దరూ నడుస్తున్నారు. "రంగయ్యా! నువ్వీ మామూళ్ళలో వసూలయిన డబ్బు ఎంత వుంది" అని హఠాత్తుగా అడిగాడు ప్రభాకర్ రంగయ్యని.

"షుమారు రు. 200 దాకా అయింది బాబూ." అతని కెందుకో అనుకుంటూ జవాబు చెప్పాడు రంగయ్య. ఇదంతా నువ్వేం చేస్తావ్ అనే ధోరణిలో ప్రశ్నించాడు ప్రభాకర్. అదేం ప్రశ్న బాబూ. ఏం చేస్తాను పారేస్తానా అని నవ్వాడు రంగయ్య. "అది కాదు రంగయ్యా! నువ్వీ డబ్బుని దేనికింద ఖర్చు పెడతావు?" అని నెమ్మదిగా అతని నవ్వు లెక్క చేయని వాడిలా అడిగాడు ప్రభాకర్. "నేను, నా భార్యా, పిల్లలూ సంవత్సరానికి సరిపడే బట్టలు కుట్టించుకుంటాం బాబూ." అని తన నవ్వును ఆపి సమాధానం చెప్పాడు రంగయ్య. అది విని "అదృష్టవంతుడివి రంగయ్యా!" అని తనలో తను అనుకొంటున్నట్లుగా పైకే అనేసి వెళ్ళిపోయాడు ప్రభాకర్. అతనెందుకలా అన్నాడో అర్థంలేని రంగయ్య అతనివైపే కొంచెం సేపు చూసి తన దారిన వెళ్ళిపోయాడు.

పరాకుగా ఇంటికి చేరిన ప్రభాకర్‌ను చుట్టేసుకున్నారు పిల్లలిద్దరూ. తాత్కాలికంగా అశాంతిని పారద్రోలి రవి, రాధల్ని ముద్దాడుతూ పక్కన చేర్చుకున్నాడు ప్రభాకర్. కుర్చీలో తండ్రి ఒడిలో కూర్చున్న రాధ హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చినదానిలా "నాన్నా! మరే మేము రోజుస్కూలు నించి ... ఇంకా ఏదో చెప్పబోతుండగా మధ్యలో శాంత వచ్చి పిల్లలిద్దర్ని లేపించి "రవీ. మీరిద్దరూ వెళ్ళి ఆడుకోండమ్మా కొంచెంసేపు రాగానే అన్నాలు పెడతాను" అని చెప్పి పంపేసింది.

"అదేమిటి శాంతా! పాప ఏవో కబుర్లు చెప్తుంటే మధ్యలో లేపావేం! వెళుతున్న పిల్లలవైపే చూస్తూ అడిగాడు ప్రభాకర్. "కబుర్లు దేముందిలెండి. రోజూ వుండేవేగా! టిఫిన్, కాఫీ తీసుకొని తీరిగ్గా కబుర్లాడుకోవచ్చు." నవ్వుతూ జవాబిచ్చి లోపలికి వెళ్ళింది శాంత.

రాత్రి భోజనాల ముందు కూర్చున్న ప్రభాకర్‌కి రోజూ ఉండే సరస సంభాషణలు ఆరోజు లోపించినట్లనిపించింది. చెల్లెలువంక చూశాడు. మౌనంగా అన్నం కలుపుతోంది కవిత. భార్యకూడా గంభీరంగా ఉన్నట్టు భర్తకు, అతనడిగేదేమో ఏం కావాలో చూస్తూ ఆలోచనలో మునిగింది. రోజూ తనతోనే భోజనంచేసే పిల్లలు లేరక్కడ. నెయ్యి వేసుకుంటూ "శాంతీ, పిల్లలేరీ" అని అడిగాడు ప్రభాకర్. "వాళ్ళకి ఆకలిగా ఉందంటే త్వరగా పెట్టేశానండి. తినగానే నిద్రపోయారు" తలెత్తకుండానే జవాబిచ్చింది శాంత. పరధ్యానంగా ఉన్న ప్రభాకర్ అంతకన్నా ప్రశ్నించలేదు. మౌనంగా తిని లేచివెళ్ళాడు. రోజూ పిలిస్తేనే కాని రాని పిల్లలు ఈ రోజు త్వరగా ఆకలనట మేమిటని? నిద్రపోవట మేమిటని .... వగైరా ప్రశ్నిస్తాడేమో ననుకొన్న శాంత అతడు ప్రశ్నలు వేయకపోవడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. త్వరగా తనూ తినేసి వంట ఇల్లు సర్దుకొని గదిలోకి వచ్చి చాప పరుచుకొంటూ భర్త మంచం వైపు దృష్టి సారించింది శాంత. అతడు కిటికీ ప్రక్కన నిలబడి సిగరెట్టు కాలుస్తూండటం గమనించి ఆశ్చర్యపోయింది. రోజూ భోజనం కాగానే మంచానికి అంటుకుపోయే భర్త పదకొండయినా నిద్రపోలేదేమా అని

ఆశ్చర్యపోయింది.

'ఏమండీ నిద్ర పోలేదా?' మృదు స్వరంతో అడిగింది శాంత. 'లేదు శాంతా ఇప్పుడిప్పుడే నిద్ర వచ్చేటట్లున్నది!" అంటూ సిగరెట్ పారేసి మంచం మీద చేరాడు.

ఏ రెండు గంటలకో నిద్రపట్టిన ప్రభాకర్ రవి ఏడుపుతో తెల్లగా తెల్లవారి లేచాడు. టైమ్ చూస్తే ఏడుగంట లయింది. తను రోజు టైముకల్లా స్నానంచేసి, కాఫీ త్రాగి పేపరు చూస్తూ ఉంటాడు. శాంతైనా లేపలేదేమా?' అని దుప్పటి లాగేసి చూశాడు ప్రభాకర్.

"పాపా! మాస్టారితో నువ్వు చెప్పు. నాన్నగారికి జీతాలు రాగానే ఇస్తారని రవీ! ఏడవకు నాన్నా! అక్క చెప్తుందిగా! ఈ పూటకి వెళ్ళండి. మధ్యాహ్నం నాన్నతో చెప్పి యిప్పిస్తాను." అంటూ పిల్లల్ని సముదాయిస్తోంది శాంత. టవల్ భుజాన వేసుకొని అటు వెళుతున్న ప్రభాకర్ భార్య మాటలు విని ఆగాడు "ఏమిటి శాంతా! జీతాలంటున్నావ్" అంటూ ప్రశ్నించాడు. శాంత చెప్పేలోపే రవి అందుకున్నాడు. "మరే నాన్నా! దసరా మామూళ్ళని మాస్టారు నన్ను నాలుగు రూపాయలు, అక్కని అయిదు రూపాయలు తెమ్మన్నారు. వారం రోజులనుంచీ అడుగుతున్నా అమ్మ మీతో చెప్పనియటం లేదు. నిన్న మధ్యాహ్నం మాస్టారు, డబ్బు తెచ్చేవరకు రావద్దని పంపేశారు." కన్నీళ్ళు ఉబుకుతుండగా చెప్పాడు రవి. 'అలాగా! ఉండండి బాబూ ఇప్పుడే వస్తాను" త్వర త్వరగా లోపలికి వెళ్ళి తొమ్మిది రూపాయలు తెచ్చిచ్చాడు. పిల్లలిద్దరూ ఆనందంగా వెళ్ళిపోయారు.

ప్రభాకర్ స్నానంచేసి గదిలో కాఫీ తీసుకుంటుండగా పాకీమనిషి వచ్చిందని దసరా మామూలు అడుగుతున్నదని చెప్పటానికి వచ్చింది శాంత. భార్య చెప్తుండానే చుక్కమ్మ కంఠ ధ్వని విన్న ప్రభాకర్ రెండు రూపాయలు తీసి చుక్కమ్మకివ్వమని ఇచ్చాడు. భోజనానికి కూర్చోబోతుండగా గూర్ఖా వచ్చాడని చెప్పింది కవిత. కూర్చోబోతున్న వాడల్లా లేచి బయటికి వచ్చాడు "ఏమిటి ఖాన్! ఇప్పుడు వచ్చావు" టవల్ కప్పుకుంటూ వచ్చి అడిగాడు.

ఏం లేదు సార్! దసరా మామూలుకని వచ్చాను అని చెప్పాడు ఖాన్. ఓ.... అందుకా! మరచాను ఆ విషయం, వస్తున్నాను ఉండు అంటూ లోపలికి వెళ్ళి మూడు రూపాయలు తెచ్చిచ్చాడు ప్రభాకర్ అంతకన్నా ఇవ్వలేనని చెప్తూ. గొణుక్కుంటూ వెళ్ళాడు ఖాన్.

ప్రభాకర్‌కి ఆ రోజు ఆఫీస్‌కి సంబంధించిన వాళ్ళెవరో చనిపోవటంతో శెలవు దినం. లీవ్గా భోంచేసి ఈజీ ఛైర్‌లో వాలి మగతగా నిద్ర పోతున్నాడు "పోస్ట్" అన్న కేకతో ఉలిక్కిపడి లేచాడు. కవిత చదువుకుంటూ అక్కడే పడుకొని నిద్రపోయింది. శాంత దొడ్లో ఎక్కడో ఉన్నట్లుంది. తను లేవక తప్పదనుకుంటూ లేచి ఉత్తరం అందుకున్నాడు. దసరా శెలవులకని వస్తున్నట్లు రాసిన పెద్దచెల్లెలి ఉత్తరం చూసి సంతోషించాలో, దుఃఖించాలో తెలియలేదు ప్రభాకర్‌కి. సార్ అన్న పోస్‌మాన్ కేకతో ఇహలోకానికి వచ్చి ఏమిటన్నట్లుగా చూశాడు. నా మామూలు సార్ తలదించుకొని అన్నాడు విశ్వనాథం. లోపలికి వెళ్ళి తెచ్చి యిచ్చాడు అతని మామూలు మూడు రూపాయలు. విశ్వనాథం అది తీసుకొని సైకిలెక్కి వెళ్ళిపోయాడు.

ఇంటిదగ్గరొకడు. ఆఫీసులో ఒకడు. ఇద్దరిపోస్ట్‌మాన్స్‌బాధతనకి. ఇద్దరిలోఎవళ్ళ

తివ్వకున్నా ప్రమాదమే. వీడి కివ్వకపోతే వచ్చిన ఉత్తరాలు ఇవ్వడు. వాడికివ్వకుంటే ఊరంతా ప్రచారం చేస్తాడు. వీడె సయం మూడు టీపాయితో తిట్టుకోకుండా వెళ తాడను కుంటూ ఉత్తరం పట్టుకొని లోపలికి వచ్చాడు ప్రభాకర్.

బట్టలుతికి ఆరేసి లోపలికి వస్తున్న శాంత భర్త చేతిలో ఉత్తరం చూసి ఎక్కడున్నుంచంత ఉత్తరం అంటూ ఆత్రంగా అడిగింది. సమాధానం చెప్పకుండా మౌనంగా అందించాడు ప్రభాకర్. చదివేసి భర్తకే ఇచ్చింది శాంత. అయితే మీ పెద్ద చెల్లాయి వస్తోందన్న మాట అన్నది మెల్లిగా. అప్పుడే స్కూలునుంచి హడావుడిగా వస్తున్న పిల్లల మాట విన్నారు.

భలే... భలే పెద్దత్త వస్తోందా; ఎంచక్కా ఆడుకోవచ్చు అంటూ గంతులేశారు ఆగోలకి కవిత నిద్రచెడింది. నిద్రలేచిన కవిత చుట్టూ చేరి గంతులేశారు. పిల్లలిద్దరూ పెద్దత్తా, శైలూ వస్తున్నారోచ్ అంటూ, నిజమా అన్నట్లు ప్రశ్నార్థంగా చూసింది కవిత. అన్నా వదినల వైపు, నిజమే నన్నట్లుగా ఉత్తరం చూపించాడు ప్రభాకర్. అక్క వస్తోందన్న విషయం విని ఏమాత్రం సంతోషము ప్రకటించలేక పోయింది కవిత. అది గమనించి ఆశ్చర్యపోలేదు ప్రభాకర్ దంపతులు. తమ బాధల్లో తాము ఉండీ, ఉన్నంతలోనే ఆప్యాయంగా చూసినా ఇంకా అవీ, ఇవీ పెట్టలేదని సాధిస్తూ సూటీపోటీ మాటలతో చిత్రహింస పెట్టే పెద్దచెల్లెలు సరళ స్వభావం, అన్నయ్యకి ఎక్కడ బాధ కలుగుతుందోనని ఉన్నదాన్లోనే తృప్తిగా ఉంటూ ఏమీలేకున్నా, అన్నీ ఉన్నట్లే సంతోషం వ్యక్తపరచే చిన్నచెల్లెలు కవిత స్వభావం

## హిప్పి

మంగలి కత్తుల
తుప్పు వదిలి
ఎంగిలి హిప్పీల
గాలాలకు పట్టుకుంది.
ఆ గాలాలలో
పూజా మందిరపు
పూసల దండలు
ఇత్తడి విడియాలు
చిక్కుకుని
గిలగిలా తన్నుకుంటున్నాయి.
ఉప్పెనలా పెరుగుతున్న
ఆ హిప్పీల తుప్పు
వదిలినప్పుడు
ఉండబోదు
ఏ 'ముప్పు

— కె. హరనాథ్

బేరీజు వేస్తూ నిలబడ్డాడు ప్రభాకర్

ఆ రాత్రి పడుకోబోయే ముందు దసరా మామూళ్ళుపోను మిగిలింది భార్యచేతిలో పెట్టాడు ప్రభాకర్, ఇది శాంతా చివరికి మిగిలింది. ఎలా వాడుతావో మరి అన్నాడు. శాంత ఏమీ మాట్లాడకుండా అందుకున్నది.

ప్రభాకరే మాట్లాడాడు. కాంతా! మన జీవితాలెప్పుడింక బాగుపడేది. మనం సుఖ పడేది ఎప్పుడు? ఒక్క పండక్కి కూడా ఇంట్లో బట్టలు లేకేక పోతున్నాం అంటూ నిట్టూర్చాడు. ఫరవాలేదు లెండి. రోజు లెప్పుడూ ఒకేలాగ ఉంటాయా? ముందు ముందు ఎలా ఉంటాయో ఎవరుచెప్పగలం? మన పిల్లలైనా వృద్ధిలోకి రావాలని మనం కోరుకోటం తప్ప ఏం చేయలేం మనం అంటూ భర్తని సమాధాన పరచింది కాంత.

అవును. పిల్లలనైనా బాగా చదివించాలి. వాళ్ళు కూడా నా లాగా ప్రతిదానికీ ఇబ్బంది పడకూడదు అనుకుంటూ నిద్ర కుపక్రమించాడు. పడుకున్నాడే కాని ఎంతకీ నిద్ర రావటంలేదు ప్రభాకర్ కి. ఛీ! ఏం జీవితాలివి మధ్య తరగతి జీవితాలంత హీనమైన బ్రతుకులు మరేమీ లేవేమో ప్రపంచంలో. ఆఫీసులో ప్యూన్ పని చేస్తున్న రంగయ్యే తన కన్నా నయం, దసరా మామూళ్ళతో సంవత్సరానికి సరిపడా బట్టలు కొనుక్కుంటాడు. తనేమరి ఎప్పుడు కొనాలన్నా ఎన్నో ఖర్చులు. ఎప్పుడూ లోటు బడ్జెట్. ఈ దసరా వచ్చిందంటే ఇక ఈ బాధలు చెప్పక్కర్లేదు అనుకుంటూ ఆలోచిస్తూ పడుకున్నాడు ప్రభాకర్.

ప్రక్కగదిలో పడుకున్న కవితకి కూడా నిద్ర పట్టటంలేదు పాపం అన్నయ్య, తను చదువుకోటానికే కాలేజి మానేశా ననుకుంటున్నాడు. తనకేం తెలుసు తను కాలేజికి వెళితే లెక్చరర్ల మామూలు వెళ్ళక పోయినా, కాంటీన్ మామూలు, క్లాసుప్యూన్ మామూలు, ఇంకా.... ఇంకా.... ఎన్నో దసరా మామూళ్ళని ఎదుర్కోవాలి. అందుకే ఈ వారం మానేస్తే పండగ అయిన తర్వాత అవే సమసి పోతాయి ఇప్పటికే అన్నయ్య ఎన్నో ఇబ్బందుల్లో ఇరుక్కున్నాడు ప్రతి ఏడూ ఈ దసరా అన్నయ్యని మనశ్శాంతికి కరువు చేస్తుంది. ఈ నెల్లో జీతంలో నాలుగోవంతు దసరా మామూళ్ళకే పోతుంది. అక్కయ్య కూడా దసరాకే దిగుతుంది. అక్కడ్నుంచి ఎన్నో ఖర్చులు, అప్పులు. తీర్చటానికి అన్నయ్య ఎన్నో ఖర్చులు మానుకొని దాదాపు ఆరునెలలు అవస్థ పడటం. ఎలాగో తీరాయనుకుంటే మళ్ళా దసరా రావటం. అక్కయ్య రావటం. ఈ బాధలన్నీ ఎప్పుడు తీరతయ్యో అన్నయ్యకి....ఇలా అనుకుంటూ ఆలోచిస్తూ పడుకున్నది కవిత.

కవిత గదిలో లైటు వెలుగుతూండటం చూశాడు ప్రభాకర్. చెల్లెలి గురించి జాలి వేసింది, పిచ్చి చెల్లాయి. తను కాలేజీకి వారం రోజులనుండీ ఎందుకు మానేసిందో. తనకు తెలియదా. తనూ కవితలా వారం మానేస్తే ఎన్ని ఖర్చులు తప్పివయ్యో! తనకి జీవితాంతం ఈ దసరా అశాంతినివ్వక తప్పదు అనుకొంటూ విచారంగా నిద్రకుపక్రమించాడు ప్రభాకర్ అనబడే మధ్య తరగతి కుటుంబి.